TRUTH | PEOPLE | NATION

ప్రజల పక్షం.. ప్రజా స్వరం..

# రిపబ్లిక్ హిందుస్థాన్

REPUBLIC HINDUSTHAN TELUGU DAILY

NEWS VIEWS FOR A BETTER TOMORROW

సత్యం కోసం.. సమాజం కోసం.. భారతం కోసం..

సంపుటి: 2 సంచిక: 142 | శనివారం 03 అక్టోబర్ 2026 | ఆదిలాబాద్ | హైదరాబాద్ | ఎడిటర్ : రాఠోడ్ రాజు | పేజీలు : 4 | వెల: రూ.2.00



2వ పేజీలో...

## ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే

- మరోసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన ఎలాన్ మస్క్
- ఇన్‌స్టాగ్రామ్‌పై ఎలాన్ మస్క్ వివాదాస్పద వ్యాఖ్య
- ఈ ఏడాది మే నెలలో కూడా ఇలాంటి వ్యాఖ్యలే చేసిన మస్క్
- మస్క్ వ్యాఖ్యలపై సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలు

ఢిల్లీ,: టెస్లా, స్పేస్‌ఎక్స్ అధినేత, ఎక్స్ (గతంలో ట్విట్టర్) యజమాని ఎలాన్ మస్క్ మరోసారి తన వ్యాఖ్యలతో వార్తల్లో నిలిచారు. 'ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసం' అంటూ ఆయన చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియాలో కొత్త చర్చకు దారితీసింది. వివరాల్లోకి వెళితే, గైగర్ క్యాపిటల్ అనే ఓ వెంచర్ క్యాపిటలిస్ట్ అక్టోబర్ 1న ఎక్స్ ప్లాట్‌ఫామ్‌పై ఒక పోస్ట్ చేశారు. 'ఇన్‌స్టాగ్రామ్ ఒక మహిళా యాప్' అని పేర్కొంటూ, దాన్ని తన ఫోన్ నుంచి తొలగించినట్లు తెలిపారు. దీనికి ఎలాన్ మస్క్ స్పందిస్తూ, "ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే" అని రిప్లై ఇచ్చారు.

## ఫ్లైదుబాయ్ హీరోకు ప్రధాని మోదీ వీడియోకాల్



- స్మిత్ ధైర్య సాహసాలను కొనియాడి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష
- యూఏఈ ఆసుపత్రిలో కోలుకుంటున్న పైలట్
- ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్న వైద్యులు
- భారత రాయబార కార్యాలయం పూర్తి సహాయం అందిస్తోందని వెల్లడి

ఢిల్లీ,: ఫ్లైదుబాయ్ విమానంలో పెను ప్రమాదాన్ని తప్పించిన భారత పైలట్ కెప్టెన్ స్మిట్ మచ్చార్‌తో ప్రధాని నరేంద్ర మోదీ శుక్రవారం ఫోన్‌లో మాట్లాడారు. ప్రస్తుతం యూఏఈలోని అబుదాబిలో చికిత్స పొందుతున్న ఆయన .. ఘటనకు సంబంధించిన విషయాలు పంచుకున్నారు. ఆ సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికులను కాపాడిన ఆయన ధైర్యసాహసాలను ప్రధాని ప్రశంసించగా.. మచ్చార్ భావోద్వేగానికి లోనయ్యారు. కో-పైలట్ తనపై ఎలా దాడి చేశాడో.. ఆ సమయంలో తనకు ధైర్యం ఇచ్చిన విషయాలేంటో కెప్టెన్ స్మిట్ మచ్చర్ ప్రధాని మోదీకి వివరించారు. దాడిలో తీవ్రంగా గాయపడి లేవలేని పరిస్థితిలో ఉన్నప్పటికీ.. విమానం ఒక్కసారిగా కిందకు దిగడాన్ని గమనించానని చెప్పారు.

2వ పేజీలో...

## పాఠశాలల్లో అల్పాహార పథకం

### సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- డిసెంబర్ 9న రాష్ట్రవ్యాప్తంగా అల్పాహార పథకం ప్రారంభం
- సెంట్రలైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌తో ఒప్పందాలు
- నాగర్‌కర్నూల్, వికారాబాద్‌లలో వంటశాలల కోసం ముందుకొచ్చిన ప్రైవేటు సంస్థలు
- నవంబర్ 30 కల్లా ఏర్పాట్లు పూర్తి చేయాలని సీఎం రేవంత్ ఆదేశం
- ఆహార నాణ్యత పర్యవేక్షణకు కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని సూచన



2వ పేజీలో...



2వ పేజీలో...

## గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

హైదరాబాద్ : హైదరాబాద్ గాంధీ భవన్‌లో జాతిపిత మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, హైదరాబాద్ ఇంచార్జి మంత్రిపొన్నం ప్రభాకర్, మంత్రులు వివేక్ వెంకట్ స్వామి, అజారుద్దీన్ తదితరులు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్లు, జనరల్ సెక్రటరీలు, పలువురు డీసీసీ అధ్యక్షులు,..



2వ పేజీలో...

## విద్యుత్ కొరత లేకుండా చూస్తున్నాం

### మంత్రి కోమటిరెడ్డి

నల్గొండ : రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం నల్గొండ పట్టణంలో గాంధీ జయంతి కార్యక్రమాలు ముగించుకుని నల్గొండలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. గతంలో తాను సబ్‌స్టేషన్లలో లాగ్‌బుక్‌లు పరిశీలించిన విషయం వాస్తవమేనని మంత్రి తెలిపారు. అప్పట్లో కొందరు ఆపరేటర్లు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయడం లేదని స్వయంగా చెప్పారని గుర్తు చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో విద్యుత్ కొరత లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. నిన్న జరిగిన క్యాబినెట్ సమావేశంలో సుమారు ఐదు గంటల పాటు విద్యుత్, కరువు పరిస్థితులపై చర్చించినట్లు తెలిపారు.



## గాంధీ బాటలో వికసిత

- బాపూజీ ఆశయాలపై మోదీ కీలక సందేశం
- గాంధీజీకి ప్రధాని మోదీ నివాళులు
- బాపూజీ ఆశయాలు మెరుగైన సమాజ నిర్మాణానికి దిక్సూచి అని వ్యాఖ్య
- గాంధీ సిద్ధాంతాలకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందన్న మోదీ
- గాంధీ జయంతి రోజున ఖాదీ ఉత్పత్తులు కొనాలని పిలుపు
- లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులర్పించిన మోదీ

2వ పేజీలో...

ఢిల్లీ,: జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలు ఎప్పటికీ మానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సత్యం, అహింస, నిరాడంబరత, స్వదేశీ భావనలతో కూడిన బాపూజీ జీవితం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గాంధీజీ చూపిన బాటలో నడుస్తూ మెరుగైన సమాజంతో పాటు వికసిత భారత్ నిర్మాణం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



## ఎన్నికలకు బీజేపీ వ్యూహాత్మక అడుగులు

హైదరాబాద్,: రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్ని కల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షత న నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరి ధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రి య నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకు లకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది.



## ఖైరతాబాద్ ఉపఎన్నికపై.. కొనసాగుతున్న ఉత్కంఠ

### దానం గెలుపును సవాల్ చేసిన విజయారెడ్డి

2వ పేజీలో...

- పిటిషన్‌పై తనకు పూర్తి నమ్మకముందన్న నేత
- దానం ఎన్నిక రద్దయితే తనను ఎమ్మెల్యేగా ప్రకటించాలని వాదన
- పిటిషన్ తేలే వరకు ఉపఎన్నిక వద్దన్న విజయారెడ్డి

హైదరాబాద్,: ఖైరతాబాద్ ఉపఎన్నికపై ఉత్కంఠ కొనసాగుతోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో దానం నాగేందర్ గెలుపును సవాల్ చేస్తూ కాంగ్రెస్ నేత విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ నేపథ్యంలో పిటిషన్‌పై తుది తీర్పు వచ్చే వరకు ఉపఎన్నిక నిర్వహించవద్దని ఆమె హైకోర్టును కోరారు. తాజాగా మీడియాతో మాట్లాడిన విజయారెడ్డి.. ఈ కేసుపై తనకు పూర్తి నమ్మకం ఉందని చెప్పారు. దానం నాగేందర్ ఎన్నికను సవాల్ చేస్తూ తాను ఎన్నికల పిటిషన్ వేశానని విజయారెడ్డి తెలిపారు. తన వాదనలను కోర్టు పరిగణనలోకి తీసుకుంటుందని నమ్ముతున్నాన న్నారు. దానం నాగేందర్ ఎన్నిక చెల్లదని కోర్టు తేల్చితే.. తనను ఎమ్మెల్యేగా ప్రకటించే అవకాశం ఉందని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల పిటిషన్ తేలకముందే ఉపఎన్నిక నిర్వహించే అవకాశంపై కూడా విజయారెడ్డి అభ్యంతరం వ్యక్తం చేశారు.

# ఎన్నికలకు బీజేపీ వ్యూహాత్మక అడుగులు

మొదటిపేజీ తరువాయి...

వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని నియమించారు. హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్ఠం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ



సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్ర మాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత. రాష్ట్ర నాయక త్వంనుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

# ఫ్లైదుబాయ్ హీరోకు ప్రధాని మోదీ వీడియోకాల్

మొదటిపేజీ తరువాయి...

ఆ సమయంలో ప్రయాణికుల ప్రాణాలకు ప్రమాదం ఉందన్న భయంతో ఎలాగైనా కాక్‌పిట్ తలుపు తెరవాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు. "ఏదో విధంగా నిలబడి కాక్‌పిట్ తలుపు తెరిచాను. ప్రయాణికులు లోపలికి రావడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది" అని స్మిట్ వివరించారు. ప్రమాద సమయంలో తనకు ధైర్యం ఇచ్చింది హనుమాన్ చాలీసా అని, దానిని చదువుకుంటూ ధైర్యం తెచ్చుకున్నానని చెప్పారు. "ఆ భగవంతుడే నన్ను కాపాడాడు. మీతో మాట్లాడతానని నేను అనుకోలేదు. నాకు మీరే నాకు స్ఫూర్తి" అంటూ మచ్చార్ భావోద్వేగానికి లోనయ్యారు. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ స్మిట్ మచ్చర్ చూపిన సమయస్ఫూర్తి, ధైర్యాన్ని ప్రధాని మోదీ అభినందించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మోదీ.. త్వరగా పూర్తిగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మీకు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా.. నేను అందుబాటులో ఉంటాను అంటూ మచ్చార్‌కు మోదీ మాటిచ్చారు. బుధవారం ఉదయం దుబాయ్ నుంచి టెల్ అవీవ్ వెళ్తున్న ఫ్లైదుబాయ్ ఎఫ్‌జెడ్1073 విమానంలో కో-పైలట్ దాడి చేసిన ఘటనలో కెప్టెన్ స్మిట్ మచ్చర్ తీవ్రంగా గాయపడ్డారు. అయినప్పటికీ అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ ఆయన కాక్‌పిట్ తలుపు తెరిచి సహాయం కోరడంతో పాటు విమానాన్ని సురక్షితంగా ల్యాండ్ చేసేందుకు కీలకంగా వ్యవహరించారు. ఈ ఘటనలో విమానంలో ఉన్న 174 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కాపాడటంలో స్మిట్ మచ్చర్



పాత్ర కీలకంగా మారింది. గాయాలతో పోరాడుతూనే ఆయన చూపిన ధైర్యంపై అంతర్జాతీయంగా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఘటన అనంతరం తొలుత సౌదీ అరేబియాలోని తబూక్ ఆస్పత్రిలో ఆయనకు వైద్యం అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం యూఏఈకి ఎయిర్‌లిఫ్ట్ చేశారు. ప్రస్తుతం స్మిట్ మచ్చర్ యూఏఈలోని అబుదాబిలో చికిత్స పొందుతున్నారు. ఆయనకు శస్త్రచికిత్స విజయవంతంగా జరిగిందని.. ఆయన మాట్లాడగలుగుతున్నారని.. త్వరలో కోలుకుంటారని వైద్యులు, ఇటు భారత రాయబార కార్యాలయమూ ఒక ప్రకటన చేసింది. కెప్టెన్ స్మిట్ మచ్చార్ సాహసం చూసి దేశం గర్విస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇంతకు ముందు అభినందించారు. మరో 9/11 తరహా దాడి జరగకుండా మచ్చార్ అడ్డుకోగలిగారంటూ పొగిడారు. అంతేకాదు.. అతని కుటుంబ సభ్యులతో మాట్లాడిన ఆయన అధైర్య పడొద్దని.. భారత ప్రభుత్వం తరఫున అన్నివిధాల సాయం అందిస్తామని భరోసా ఇచ్చారు.

# గాంధీ బాటలో వికసిత భారత్

మొదటిపేజీ తరువాయి...

గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం మహాత్ముడికి నివాళులర్పించిన మోదీ.. ఆయన సందేశాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందించిన ప్రధాని.. బాపూజీ శాశ్వత సందేశం మెరుగైన సమాజం, వికసిత భారత్ నిర్మాణానికి నిరంతరం దిశానిర్దేశం చేయాలని ఆకాంక్షించారు. గాంధీజీ జీవితం సత్యం, అహింస, కరుణ, సేవలకు నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రతి కాలంలోనూ మానవాళికి ఆయన జీవితం మార్గం చూపుతుందని అన్నారు. వీడియో సందేశంలోనూ గాంధీజీ గొప్పతనాన్ని మోదీ వివరించారు. అక్టోబరు 2 ప్రాధాన్యం దేశంలోని ప్రతి చిన్నారికీ తెలుసని అన్నారు. అధికారానికి దూరంగా ఉన్నప్పటికీ కోట్లాది మంది ప్రజల హృదయాల్లో గాంధీజీ ఇప్పటికీ నిలిచిపోయారని పేర్కొన్నారు. ఆయన సిద్ధాంతాల ప్రభావం మానవాళిపై ఉన్నంతకాలం ఆ ఆశయాలు స్ఫూర్తినిస్తూనే ఉంటాయని తెలిపారు. గాంధీజీ స్వదేశీ భావనకు ఎంతో ప్రాధాన్యమిచ్చారని, ఖాదీ దానికి ప్రధాన చిహ్నమని ప్రధాని గుర్తుచేశారు. గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఒక్కరూ ఖాదీ ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. స్వదేశీ వస్తువులను గర్వంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. లాల్ బహదూర్ శాస్త్రికీ నివాళులు..: దేశ రెండో ప్రధానమంత్రి లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా ఆయన్ను కూడా ప్రధాని మోదీ స్మరించుకున్నారు. ఆయన నిరాడంబరత, దేశం పట్ల అంకితభావం ఎంతో స్ఫూర్తిదాయకమని 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. న్యూఢిల్లీలోని విజయ్‌ఘాట్ వద్ద శాస్త్రి సమాధికి నివాళులర్పించారు. 'జై జవాన్.. జై కిసాన్' నినాదంతో సైనికులు, రైతుల్లో కొత్త స్ఫూర్తి నింపిన గొప్ప నాయకుడని కొనియాడారు. బయటకు ఎంతో నిరాడంబరంగా కనిపించినా.. సంకల్పంలో మాత్రం లాల్ బహదూర్ శాస్త్రి రాతిలా దృఢంగా ఉండేవారని మోదీ గుర్తుచేశారు. రైతులు, సైనికుల సహకారంతో దేశం విజయాలు సాధించేందుకు శాస్త్రి చూపిన మార్గం చిరస్మరణీయమని అన్నారు.

# పాఠశాలల్లో అల్పాహార పథకం

మొదటిపేజీ తరువాయి...

హైదరాబాద్, : ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అమలు చేయనున్న అల్పాహార పథకం ఏర్పాట్లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారు. డిసెంబర్ 9వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని ప్రారంభించేందుకు వీలుగా నవంబర్ 30 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ పథకంలో భాగంగా సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ల ఏర్పాటుకు సంబంధించిన ఒప్పందాలు నేడు ముఖ్యమంత్రి సమక్షంలో జరిగాయి. జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో, అత్యాధునిక వంటశాలల ఏర్పాటుకు హరేకృష్ణ ఫౌండేషన్‌కు మద్దతుగా జున్నా సోలార్ సిస్టమ్స్, చైన్ ల్యాబ్స్ ఇండియా సంస్థలు ముందుకొచ్చాయి. నాగర్‌కర్నూల్‌లో కిచెన్ ఏర్పాటుకు జున్నా సోలార్ సిస్టమ్స్ తరఫున సీఎండీ శేఖర్ రెడ్డి, సీఈఓ అనిల్ బాబు రూ. 5.17 కోట్ల చెక్కును, వికారాబాద్‌లో కిచెన్ ఏర్పాటుకు చైన్ ల్యాబ్స్ ఇండియా తరఫున ప్రతినిధి డి. సుమంత్, వైస్ ప్రెసిడెంట్ బుగత సంతోష్ కుమార్ రూ. 4 కోట్ల చెక్కును ముఖ్యమంత్రి చేతుల మీదుగా హరేకృష్ణ ఫౌండేషన్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అందించే ఆహారంలో కేలరీలను లెక్కించేందుకు ప్రత్యేక యాప్‌లను వినియోగించాలని సూచించారు. స్థానిక ఆహారపు అలవాట్లకు అనుగుణంగా మెనూ ఉండాలని, ఆహార నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం దీర్ఘకాలం కొనసాగేలా సెంట్రల్ కిచెన్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో పోషకాహారం విలువలను పెంచి, హాజరుశాతాన్ని మెరుగుపరచడమే ఈ పథకం ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, హరేకృష్ణ ఫౌండేషన్ ప్రతినిధి సత్య గౌర చంద్రదాస్ స్వామీజీ తదితరులు పాల్గొన్నారు.

# రూ.56 లక్షల విలువైన బంగారం చోరీ కేసును ఛేదించిన పోలీసులు

కామారెడ్డి : బాన్సువాడ పట్టణంలో సంచలనం సృష్టించిన భారీ దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. రూ. 56 లక్షల విలువైన 31.2 తులాల బంగారం, 3 కిలోల వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకుని ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసినట్లు జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చోరీకి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. సెప్టెంబర్ 27న బాన్సువాడలోని గౌలిగూడ కాలనీకి చెందిన చింతల భాస్కర్ ఇంటికి తాళం వేసి దుకాణానికి వెళ్లగా, తాళం పగులగొట్టి బంగారు, వెండి ఆభరణాలు, నగదు, ఇన్వర్టర్ చోరీ చేసినట్లు తెలిపారు. డీఎస్పీ పి. విఠల్ రెడ్డి పర్యవేక్షణలో టౌన్ ఎస్ హెచ్ ఓ టి. శ్రీధర్, సీసీఎస్ ఇన్ స్పెక్టర్ సంతోష్ కుమార్, ఎస్సై శిరీష ఆధ్వర్యంలో మూడు ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టి సీసీ ఫుటేజ్, సాంకేతిక ఆధారాలతో నిందితులను గుర్తించామన్నారు. దొంగిలించిన సొత్తును శుక్రవారం హైదరాబాద్ లో విక్రయించేందుకు వెళ్తుండగా బొగ్గగుడిసె చౌరస్తా వద్ద వలపన్ని పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులైన దండుగుల మైసయ్య ఏ




మణికంఠ, దండుగుల ఎల్లయ్య ఏ రాజు లు బంధువులు అని, మైసయ్య బాధితుడి ఇంటి పక్కనే ఉంటూ రాకపోకలను గమనిస్తూ చోరీకి పథకం వేశాడన్నారు. జూన్, జూలైలో 6 దొంగతనం కేసుల్లో జైలుకు వెళ్లిన మైసయ్య భార్య బెయిల్ కోసం చేసిన అప్పులు తీర్చేందుకే ఈ దొంగతనం చేసినట్లు విచారణలో తేలింది. మైసయ్యపై గతంలోనే 6 చోరీ కేసులు ఉన్నాయన్నారు. నిందితుల నుంచి 31.2 తులాల బంగారం, 3 కిలోల వెండి, రూ. 9,700 నగదు, హీరో ఎఫ్ డీలక్స్ బైక్, 2 ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. కాగా నిందితులను బిచ్కుంద కోర్టులో హాజరుపరుస్తున్నట్లు ఎస్పీ తెలిపారు.

# రైతులకు అదనపు ఆదాయం కల్పించడానికి..

# అమూల్ సంస్థ ఏర్పాటు

## ఎంపీ రఘునందన్ రావు

నర్సాపూర్: రైతులకు అదనపు ఆదాయం కల్పించడానికి అమూల్ పాల సంస్థను ఏర్పాటు చేయడం జరుగుతుందని మెదక్ ఎంపీ రఘునందన్ రావు వెల్లడించారు. శుక్రవారం నర్సాపూర్ పట్టణంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్ మరియు యువ మోర్చా ఆధ్వర్యంలో సేవా సంకల్ప్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజును పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నెల రోజుల పాటు వివిధ రకాల కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసిన యువకులకు, బీజేపీ నాయకులకు, యువ మోర్చా సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే మెదక్ జిల్లా కేంద్రంలో ఈనెల 7వ తేదీన సేవా జ్యోతి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వెల్లడించారు. తూప్రాన్ మండలం బ్రాహ్మణపల్లి వద్ద ఈనెల 4వ తేదీన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా అమూల్ పాల సంస్థను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సంస్థ ఏర్పాటుతో రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ముర్ర జాతి ఇతర గేదెలకు బ్యాంకుల ద్వారా, అమూల్ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందజేసి పాల ఉత్పత్తి పెంచి రైతులను ఆర్థికంగా




బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ఈ సంస్థ ఏర్పాటుతో 200 మందికి శాశ్వత ఉద్యోగాలు, మరో 200 మందికి క్యాజువల్ ఉద్యోగాలు లభిస్తాయి అన్నారు. ఈ సంస్థతో పర్యావరణానికి, పంటలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా ఉంటుందన్నారు. ఇప్పటికే ఈ సంస్థ తెలంగాణ వ్యాప్తంగా 20,000 మంది రైతులను క్రోడీకరించి సభ్యులుగా చేర్చుకోవడం జరిగిందని, రానున్న రోజుల్లో లక్ష మంది రైతులు సభ్యులుగా చేరుతారని అన్నారు. పరిసర ప్రాంత రైతులు డెయిరీ ఫామ్ ల వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు. యుద్ధ ప్రాతిపదికన పనులను పూర్తి చేసి త్వరలోనే రైతుల ముందుకు తీసుకు వస్తామన్నారు. ఎక్కడ సమస్య ఉంటే అక్కడ నేను ఉంటానని పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాధా మల్లేష్ గౌడ్, బీజేపీ జిల్లా ఇన్చార్జి నరసింహారెడ్డి, నాయకులు ఆంజనేయులు గౌడ్, ప్రేమ్ కుమార్, సురేష్, రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా మద్యం విక్రయాలు?

కేసముద్రం: గాంధీ జయంతి సందర్భంగా డ్రై డే అమలులో ఉన్నప్పటికీ కేసముద్రం పట్టణంతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పలుచోట్ల మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. సాధారణ రోజులతో పోలిస్తే బెల్ట్‌షాపులు కిటకిటలాడుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. కేసముద్రం పట్టణంలోని జ్యోతిబాపూలే సెంటర్, ఉప్పరపల్లి రోడ్డుతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని పలు గ్రామాల్లో బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు స్థానికంగా చర్చ జరుగుతోంది. డ్రై డే నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ కొన్నిచోట్ల యథేచ్ఛగా అమ్మకాలు సాగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. డ్రై డేలో అధిక ధరలకు విక్రయాలా డ్రై డే సందర్భంగా మద్యం బాటిళ్లను సాధారణ ధరల కంటే అధిక ధరలకు విక్రయిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. డిమాండ్‌కు అనుగుణంగా ధరలు పెంచి మద్యం సరఫరా చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. డ్రై డే నిబంధనలు అమలులో ఉన్నప్పటికీ బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయాలు జరుగుతున్నాయనే ఆరోపణలు వస్తుంటే ఎక్సైజ్ శాఖ ఏం చేస్తోందని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. జిల్లా స్థాయి అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు



తేలితే బాధ్యులపై చర్యలు తీసుకుని డ్రై డే నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# గాంధీ భవన్‌లో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు

మొదటిపేజీ తరువాయి...

కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ అహింస, సత్యాగ్రహం, సత్యనిష్ఠ, సామాజిక సమానత్వం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. అలాగే దేశ సేవకు అంకితమైన లాల్ బహదూర్ శాస్త్రి సరళత, నిజాయితీ, క్రమశిక్షణ, దేశభక్తి వంటి విలువలను గుర్తుచేసుకున్నారు. వారి ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని నాయకులు పిలుపునిచ్చారు.

# విద్యుత్ కొరత లేకుండా చూస్తున్నాం

మొదటిపేజీ తరువాయి...

తెలంగాణతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ వర్షాభావ పరిస్థితుల కారణంగా కరువు పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. అయినప్పటికీ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఇతర రాష్ట్రాల నుంచి 19 వేల మెగావాట్లకు పైగా విద్యుత్‌ను కొనుగోలు చేసి సరఫరా చేస్తున్నామని తెలిపారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. సింగరేణి బొగ్గు లింకేజీ సమస్యలు, నైనీ బ్లాక్‌కు సంబంధిం చిన అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి బొగ్గు సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించేందుకు కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. నల్గొండ నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి ద్వారా నియోజకవర్గానికి ప్రత్యేకంగా 5 వేల ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. కరువు పరిస్థితులను చూసి ప్రతిపక్షాలు సంతోషిస్తున్నాయని విమర్శించిన ఆయన.. తమ ప్రభుత్వం రైతులు, ప్రజలను ఆదుకునేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధిస్తారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

# ఖైరతాబాద్ ఉపఎన్నికపై కొనసాగుతున్న ఉత్కంఠ

మొదటిపేజీ తరువాయి...

ఈ విషయంలో సుప్రీంకోర్టు తీర్పులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఒకవేళ తన పిటిషన్‌ను పక్కన పెట్టి ఉపఎన్నికకు వెళ్లే ప్రయత్నం జరిగితే.. దానికి గల కారణాలపై మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తానని చెప్పారు. ఇదిలా ఉంటే ఖైరతాబాద్ స్థానానికి ఉపఎన్నిక నిర్వహణపై ఈసీ తాజాగా హైకోర్టుకు తన వైఖరిని స్పష్టం చేసింది. విజయారెడ్డి దాఖలు చేసిన ఎన్నికల పిటిషన్ తేలే వరకు ఉపఎన్నికకు నోటిఫికేషన్ ఇవ్వబోమని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీనిపై అధికారిక అఫిడవిట్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను అక్టోబర్ 6కి వాయిదా వేసింది. ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా ఉన్న దానం నాగేందర్ అనర్హతకు గురికావడంతో ఈ స్థానం ఖాళీ అయింది. ఆయన అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టు కూడా సమర్థించింది. దీంతో ఉపఎన్నికకు మార్గం ఏర్పడింది. అయితే విజయారెడ్డి ఎన్నికల పిటిషన్ కారణంగా ఇప్పుడు ఉపఎన్నిక వ్యవహారం మళ్లీ న్యాయపరమైన చిక్కుల్లో పడింది. ఉపఎన్నిక జరిగితే కాంగ్రెస్ అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాల్సి ఉందని విజయారెడ్డి అన్నారు.

# ఇన్‌స్టాగ్రామ్ అమ్మాయిల కోసమే

మొదటిపేజీ తరువాయి...

ఈ పోస్ట్ క్షణాల్లో వైరల్ అయింది. అయితే, మస్క్ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. ఈ ఏడాది మే నెలలో కూడా ఆయన ఇదే తరహాలో కామెంట్ చేసి వివాదానికి కారణమయ్యారు. అప్పట్లో, "కొంతమంది మగవాళ్లు తమ ఇన్‌స్టాగ్రామ్ ప్రొఫైల్స్ పంపినప్పుడు, మీరు లింగమార్పిడి చేసుకుంటున్నారా ఏంటి? అని అడగాలనిపిస్తుంది" అని కూడా వ్యాఖ్యానించి విమర్శల పాలయ్యారు. మస్క్ తాజా వ్యాఖ్యలపై నెటిజన్ల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు దీన్ని హాస్యంగా తీసుకుంటుండగా, మరికొందరు జెండర్ స్టీరియోటైప్స్‌ను (లింగ పక్షపాతాన్ని) ప్రోత్సహించేలా ఉందని విమర్శిస్తున్నారు. వ్యాపారవేత్తలు, కళాకారులు, జర్నలిస్టులు ఇలా అన్ని వర్గాల వారు వాడుతున్న వేదికను ఇలా వర్గీకరించడం సరికాదని అంటున్నారు. ఎక్స్‌కు పోటీగా మెటా సంస్థ 'థ్రెడ్స్'ను ప్రారంభించినప్పటి నుంచి ఈ రెండు సంస్థల మధ్య పోటీ తీవ్రమైన విషయం తెలిసిందే.

R. HINDUSTAN
రిపబ్లిక్ హిందుస్థాన్
తెలుగు దినపత్రిక

# కట్నం తేస్తేనే టాయిలెట్ వాడుకో..

## కొత్త కోడలికి అత్తింటివారి వేధింపులు!



భదోహి: ఇంట్లో అందరూ ఉపయోగించే టాయిలెట్.. కానీ ఆ యువతికి మాత్రం తాళం వేసేశారు. కారణం.. పుట్టింటి నుంచి రూ.50 వేలు వరకట్నం తీసుకురావాలని! కట్నం డబ్బులు తెచ్చిన తర్వాతే తాళం తీస్తామని అత్తింటివారు చెప్పడంతో.. చివరకు ఆ కొత్త కోడలు టాయిలెట్ కోసం పొరుగింటి తలుపు తట్టాల్సి వచ్చింది. ఉత్తరప్రదేశ్‌లోని భదోహిలో వెలుగుచూసిన ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. భదోహిలోని రోషన్‌తారా ప్రాంతానికి చెందిన షబ్నమ్ (20) తన అత్తింటివారిపై పోలీసులకు ఫిర్యాదు చేసింది. సెప్టెంబరు మొదటి వారంలో తన తండ్రి నుంచి రూ.50 వేలు తీసుకురావాలని అత్తింటివారు డిమాండ్ చేశారని.. తాను నిరాకరించ డంతో వేధింపులు మొదలయ్యాయని ఆమె ఆరోపించింది. బాధితురా లి ఫిర్యాదు ప్రకారం.. సెప్టెంబరు 27 ఉదయం టాయిలెట్ ఉపయోగించేందుకు వెళ్లిన షబ్నమ్‌కు తలుపు తాళం వేసి కనిపించింది. బాత్రూం తలుపులు తెరవాలని అత్తింటివారిని అడిగితే పట్టించుకో లేదు. దీంతో తానే డోర్ తీసేందుకు ప్రయత్నించగా.. మామ బునియా ద్‌తో పాటు ఇతర కుటుంబ సభ్యులు ఆమెపై దాడి చేశారు. రూ.50 వేలు వరకట్నం డబ్బులు తీసుకొస్తేనే టాయిలెట్ ఉపయోగించుకో వాలని హుకుం జారీ చేశారు. ఇక చేసేదేమీ లేక ఆమె పొరుగింటికి వెళ్లి ఆమె టాయిలెట్ ఉపయోగించుకుంది. అనంతరం ఈ వేధింపులపై ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఇంట్లోని ఇతర కుటుంబ సభ్యులు ఉపయోగించాల్సి వచ్చినప్పుడు మాత్రం తాళం తీసి.. వారు వెళ్లొచ్చిన తర్వాత మళ్లీ తాళం వేసేవారని షబ్నమ్ తెలిపింది. తన భర్త ఇంతియాజ్ టాయిలెట్ తాళం తీయించేందుకు ప్రయత్నించినప్పటికీ.. తండ్రి, అన్నలకు భయపడి ఏమీ చేయలేకపో యాడని పేర్కొంది. బాధితురాలి ఫిర్యాదు మేరకు మామ బునియాద్, బావమరుదులు ఇలియాస్, నన్హే, ఆడపడుచులు సనా, రెహానాలపై సిటీ కొత్వాలి పోలీసులు కేసు నమోదు చేశారు. బీఎన్ఎస్ 85, 115(2), 351(3) సెక్షన్లతో పాటు వరకట్న నిషేధ చట్టంలోని 3, 4 సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్పీ అభినవ్ త్యాగి తెలిపారు.

# గాంధీ జయంతి స్ఫూర్తితో స్వచ్ఛ తిరుపతిని నిర్మిద్దాం

## జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్



తిరుపతి, : మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని తిరుపతి కచ్చపి ఆడిటోరియంలో నిర్వహించిన 'స్వచ్ఛాంధ్ర?స్వచ్ఛతా హి సేవా అవార్డులు?2026' ప్రదానోత్సవంలో మున్సిపల్ కమిషనర్ జయకృష్ణతో కలిసి ఆయన పాల్గొన్నారు.?ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. స్వచ్ఛ లీగ్ పోటీల్లో తిరుపతి నగరం 2024, 2025 లలో దేశంలోనే వరుసగా టాప్?3లో నిలవడం అభినందనీ యమన్నారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా స్వచ్ఛత సాధ్యం కాదని, ప్రతి ఒక్కరూ ఇంట్లోనే తడి, పొడి చెత్తను వేర్వేరుగా వేరు చేయాలని సూచించారు. తిరుపతి జిల్లా రామాపురంలో రూ.300 కోట్లకు పైగా వ్యయంతో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను 2027-28 నాటికి అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. అలాగే, నిరంతరం శ్రమిస్తున్న పారిశుధ్య కార్మికుల సేవలను కొనియాడారు.?మున్సిపల్ కమిషనర్ జయకృష్ణ మాట్లాడుతూ.. 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర'ను ఒక ప్రజా ఉద్యమంగా మలచి, 2047 నాటికి 'వికసిత భారత్' సాధనలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలు అందించిన సిబ్బందికి, సంస్థలకు జిల్లా కలెక్టర్ స్వచ్ఛతా హి సేవా అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కాపులకు వైసీపీ గాలం



విజయవాడ, : ఏపీ రాజకీయాల్లో అధికార మార్పిడి జరిగిన తర్వాత, ప్రధాన ప్రతిపక్షమైన వైసీపీ తన ఉనికిని చాటుకోవడానికి, కూటమి ఐక్యతను దెబ్బతీయడానికి అనేక మార్గాలను అన్వేషిస్తోంది. అందులో భాగంగానే రాబోయే రోజుల్లో కూటమిలోని కీలక భాగస్వామి అయిన జనసేనను, దాని మూలస్తంభమైన సామాజికవర్గాన్ని టార్గెట్ చేయడం ఒక వ్యూహాత్మక ప్రాధాన్యతగా మారింది. తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరంలో చోటుచేసుకున్న వంగవీటి రంగా విగ్రహ వివాదం యాదృచ్ఛికంగా జరిగింది కాదు. నియోజకవర్గ పరిధిలోని స్థానిక సెంటిమెంట్లను రగిల్చి, దాని ద్వారా కూటమిలోని పార్టీల మధ్య ? ప్రత్యేకించి టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య ? అపోహలు సృష్టించేందుకు వైసీపీ సిద్ధం చేసిన ఒక రాజకీయ ప్రణాళిక అని జరిగిన దాన్ని బట్టి చూస్తే అర్థమైపోతుంది. ఏదైనా ప్రాంతంలో విగ్రహాల ఏర్పాటుకు స్థానిక పరిపాలనా అనుమతులు తప్పనిసరి. కానీ, స్థానిక అధికారులు మంత్రి నిబంధనల ప్రకారం నిర్ణయం తీసుకునే లోపే, అనుమతుల కాలయాపనను నెపంగా చూపి రాత్రికి రాత్రే విగ్రహాన్ని పెట్టేయడం వెనుక స్పష్టమైన ఉద్దేశం కనిపిస్తోంది. విగ్రహం తొలగింపు పరిణామాలను తమ రాజకీయ లబ్ధికి వాడుకోవాలనేది ఇక్కడ వ్యూహం. ఈ క్రమంలోనే రాజకీయ అరంగే ట్రం కోసం వేచి చూస్తున్న వంగవీటి ఆశాకిరణ్ వంటి నాయకులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని భావోద్వేగపూరితమైన వ్యాఖ్యలు చేయడం, రాజకీయాన్ని తీవ్రతరం చేయడం గమనార్హం. ప్రజా సమస్యలపై కాకుండా విగ్రహ రాజకీయాలపై ఆత్రుత చూపడం వెనుక ఉన్న స్వార్థం ప్రజలకు స్పష్టంగానే అర్థమవుతోంది. ఈ ఉదంతం వెనుక ఉన్న ప్రధాన కుట్ర కూటమిలోని జనసేన ఓటు బ్యాంకును వేరు చేయడం. టీడీపీ పాలన వల్ల రంగా విగ్రహానికి అన్యాయం జరిగిందనే ప్రచారాన్ని హోరెత్తించడం ద్వారా ఆ వర్గం యువతలో అసంతృప్తి రగల్చాలని వైసీపీ భావిస్తోంది. రాష్ట్రంలో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలో ఉందనే నిజాన్ని మరిపించి, కేవలం కుల కోణాన్ని మాత్రమే ముందుకు నెట్టడం ద్వారా జనసేనకు లభించే సామాజిక మద్దతును బలహీనపరచడమే దీని అంతిమ లక్ష్యం. కాపు సెంటిమెంట్‌ను జనసేన నుండి వేరు చేస్తే తప్ప, ఆ పార్టీ రాజకీయ బలహీనత సాధించలేమనే అంచనాతోనే వైసీపీ ఈ రకమైన వ్యూహాలకు పదును పెడుతోంది. రాజకీయంగా ఇప్పుడిప్పుడే ప్రాధాన్యత పొందుతూ, సమ్మిళిత అధికారంలో కీలక పాత్ర పోషిస్తున్న ఒక వర్గానికి లేదా పార్టీకి ఇలాంటి వివాదాలు పెద్ద అగ్నిపరీక్ష వంటివి. అధికారంలో ఉన్నప్పుడు ఏ కొద్దిపాటి తొందరపాటు లేదా అతిగా స్పందించే ధోరణి కనిపించినా, అది ఇతర వర్గాల్లో ప్రతికూల భావన పెరిగేలా చేస్తుంది. తాము అధికారంలో ఉన్నామన్న భావనతో క్షేత్రస్థాయి శ్రేణులు సంయమనం కోల్పోతే, అది మిగిలిన సామాజికవర్గాలను దూరం చేసే ప్రమాదం ఉంది. ప్రత్యర్థులు పన్నిన ఈ కుల రాజకీయ వలలో చిక్కుకోకుండా ఉండాలంటే, భావోద్వేగాల కంటే పరిపక్వతతో కూడిన నిశ్శబ్ద వ్యూహం చాలా అవసరం. వైసీపీ విసిరిన ఈ విగ్రహ రాజకీయం నుంచి పాఠాలు నేర్చుకోవాల్సింది కూటమి నాయకత్వమే. చిన్న విషయాలను సైతం పెద్ద వివాదాలుగా మార్చేందుకు ప్రతిపక్షం సిద్ధంగా ఉందనే వాస్తవాన్ని గుర్తించాలి. అధికారంలో ఉన్న పక్షాలు ముందస్తుగా చట్టబద్ధమైన పరిష్కారాలు చూపాలి తప్ప, వివాదాలు పెరిగే వరకు వేచి చూడకూడదు. కాపు ఓటు బ్యాంకుతో పాటు ఇతర వర్గాల మద్దతును సమతుల్యంగా కాపాడుకోవాలంటే, జనసేన శ్రేణులు తీవ్ర సంయమనం పాటించాల్సిన అవసరం ఉంది. లేనిపక్షంలో, ప్రత్యర్థులు ఆశించినట్లుగానే సామాజిక సమీకరణాలు దెబ్బతిని, అంతిమంగా రాజకీయంగా ఎదిగుతున్న వర్గానికే కోలుకోలేని నష్టం జరుగుతుంది. రెండు చేతులు కలిస్తేనే చప్పట్లు వస్తాయన్న సంగతిని ఎవరూ మర్చిపోకూడదు.

# డైరక్ట్ ఎన్నికలతో ఇబ్బందులేనా..?

నెల్లూరు, : కూటమి ప్రభుత్వం మున్సిపల్ చట్టాలకు సవరణలు చేస్తూ మేయర్లు, మున్సిపల్ ఛైర్మన్‌లను ప్రజలే నేరుగా ఎన్నుకునే ప్రత్యక్ష ఎన్నికల విధానాన్ని పునరుద్ధరించడం వైసీపీ రాజకీయ సమీకరణాలను ప్రభావితం చేస్తోంది. పరోక్ష ఎన్నికల విధానంలో కార్పొరేటర్లు, కౌన్సిలర్లను గెలిపించుకుని, అనంతరం రాజకీయ సమీకరణాలతో , క్యాంప్ రాజకీయాలతో మేయర్ పీఠాలను దక్కించుకోవడానికి , కనీసం గట్టి పోటీ ఇవ్వడానికి అవకాశముండేది. వార్డుల వారీగా పరిమిత శక్తిని ఉపయోగించి కొన్ని స్థానాలు గెలిచినా పార్టీ ఉనికి ఉందనే " సంకేతాలు ఇచ్చే అవకాశం దక్కేది. అయితే, నగర లేదా పట్టణ స్థాయి మొత్తాన్ని ఒకే నియోజకవర్గంగా భావించి జరిగే ఈ ప్రత్యక్ష పోరులో విజయం సాధించాలంటే విస్తృతమైన ప్రజాదరణతో పాటు సమగ్రమైన యంత్రాంగం అవసరం. ఇది ప్రతిపక్షంలో ఉన్న వైసీపీకి అతిపెద్ద సమస్యగా మారింది. మేయర్ , ఛైర్మన్ స్థాయి ప్రత్యక్ష ఎన్నికలంటే నగరమంతటా ప్రచారం నిర్వహించడం, భారీ ఎత్తున ఆర్థిక, అంగబలాలను సమకూర్చుకోక తప్పదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి పార్టీల వైపు నుంచి నగరాల్లో పోటీకి బలమైన ఆర్థిక సామర్థ్యం, సామాజిక మద్దతు ఉన్న నేతలు సులభంగానే సిద్ధమవుతున్నారు. మరోవైపు ప్రతిపక్షంలో ఉన్న వైసీపీ తరపున అంత భారీగా ఖర్చు పెట్టి, అధికార యంత్రాంగాన్ని ఎదుర్కొని పోరాడేందుకు ఆ స్థాయి హెవీవెయిట్ అభ్యర్థులు లభించడం కష్టంగా మారింది. పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్నవారు కూడా భారీగా సొంత నిధులు వెచ్చించడానికి వెనుకంజ వేస్తుండటంతో, ప్రధాన నగరాల్లో పరువు నిలబెట్టుకునే స్థాయిలో బలమైన అభ్యర్థులను ఖరారు చేయడం పార్టీ నేతలకు పెద్ద సవాలుగా మారింది. గతంలో వార్డు స్థాయి ఎన్నికల్లో స్థానిక బలగాలు, వ్యక్తిగత సంబంధాలు పనిచేసేవి. కానీ ఇప్పుడు మేయర్, మున్సిపల్ ఛైర్మన్ల ప్రత్యక్ష ఎన్నికల వల్ల ఓటర్ల దృష్టి వార్డు సభ్యుల కంటే ప్రధాన పదవిపైనే ఎక్కువ కేంద్రీకృతమవుతుంది. నగరవ్యాప్తంగా అధికార పార్టీ వీచే గాలి , అభ్యర్థి ప్రాభవం ఆటోమేటిక్‌గా కింద ఉన్న వార్డు కార్పొరేటర్, కౌన్సిలర్ స్థానాలపై కూడా ప్రభావం చూపుతుంది. మేయర్ అభ్యర్థికి గెలుపు అవకాశాలు లేవని భావిస్తే, అది కింది స్థాయి వార్డు అభ్యర్థుల ప్రచారంపై, అలాగే ఓటర్ల మూడ్‌పై ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈ సమగ్ర ప్రభావం వల్లనే పలు పట్టణాల్లో వైసీపీకి చెందిన కింది స్థాయి క్యాడర్ వార్డు స్థాయి పోటీని కూడా తీవ్రంగా తీసుకోలేని నైరాశ్యంలోకి జారుకుంటోంది. ప్రత్యక్ష ఎన్నికల విధానంపై వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రత్యక్షఎన్నికలు రావడంమంచిదేనని స్పందించారు. అయితే, పార్టీ క్షేత్రస్థాయి బలాబలాలు, నగర ప్రాంతాల్లో ఉండే ప్రతికూల వాతావరణం, అలాగే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎదురయ్యే వనరుల కొరతను లోతుగా విశ్లేషించకుండానే అధినేత ఆ ప్రకటన చేశారని పార్టీ సీనియర్ నేతలు మథనపడుతున్నారు. నాయకులకు కేవలం ఆదేశాలు ఇవ్వడమే తప్ప, ప్రతిపక్షంలో ఉన్న ఈ క్లిష్ట సమ యంలో అభ్యర్థులకు అవసరమైన ఆర్థిక లేదా క్షేత్రస్థాయి రక్షణ బాధ్యతను పార్టీ కేంద్ర నాయకత్వం ప్రత్యక్షంగా తీసుకుంటుందనే స్పష్టమైన అభయాన్ని ఇవ్వలేకపోతున్నారు. అందుకే లోకల్ పోరును

# తెరపైకి సూట్ కేసు పార్టీలు

ఇప్పటి వరకు సూట్ కేసు కంపెనీలనే చూశాము... ఇప్పుడు సూట్ కేసు పార్టీలు కూడా వచ్చేవాయి..కాగితాలకే పరిమితమైన కొన్ని పార్టీలకు విరాళాల రూపంలో వందల కోట్ల నిధులు అందుతున్న విషయం మూడు వారాల కిందట వెలుగులోకి వచ్చింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌లో సీఐడీ క్రైమ్ పోలీసులు తాజాగా ఇటువంటి పార్టీలపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. గుజరాత్‌లోని ఆరు చిన్న పార్టీలు 2023-24లో 1700 కోట్ల రూపాయల విరాళాలు అందుకున్నట్టు పరిశోధనలో తేలింది. ఈ మొత్తం బీజేపీ మినహా అన్ని జాతీయ పార్టీల మొత్తం ఆదాయానికి కంటే ఎక్కువ. భారతీయ న్యాయసంహిత (బీఎన్ఎస్)లోని 173 సెక్షన్ ప్రకారం ఈ రాజకీయ పార్టీలపై కేసులు నమోదు చేశారు. ఆదాయపు పన్ను శాఖ అధికారుల ఫిర్యాదు మేరకు ఆరు పార్టీల్లో కనీసం మూడింటిపై పోలీసు కేసులు నమోదు అయ్యాయి. భారతీయ నేషనల్ జనతా దళ్, గరీబ్ కల్యాణ్ పార్టీ, స్వతంత్ర అభివ్యక్తి పార్టీలపై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. స్థానిక గుజరాతీ వార్తా పత్రికల ప్రకారం సత్యవాది రక్షక్ పార్టీ అనే నాల్గో పార్టీపై కూడా ఎఫ్ఐఆర్ రిజిస్టర్ అయ్యింది. అయితే దీనికి సంబంధించిన ఎఫ్ఐఆర్ కాపీ వద్ద లేకపోవడంతో నిర్ధరించలేకపోతోంది.'ఈ కేసులో రెండు పార్టీలు అహ్మదాబాద్‌కు చెందినవికాగా, మరొకటి గాంధీనగర్‌కు చెందింది' అని గాంధీనగర్ సీఐడీ క్రైమ్ విభాగం అధికారి ఒకరు చెప్పారు. ఈ కేసులో అరెస్టులు ఏమైనా జరిగాయా అని అడగగా, ' ఇప్పటి వరకు ఒక్కర్ని కూడా అరెస్టు చేయలేదు, దర్యాప్తు కొనసాగుతోంది' అని చెప్పారు. గాంధీనగర్ కేంద్రంగా నడుస్తున్న భారతీయ నేషనల్ జనతా దళ్, దానితో సంబంధం ఉన్న నలుగురిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు నమోదు చేసింది. ఈ పార్టీ 2019-20 నుంచి 2024-26 వరకు 1,143 కోట్ల నిధులు అక్రమ పద్ధతిలో స్వీకరించిందని, దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్ల రూపాయలు నష్టం వాటిల్లినట్టు అభియోగాలు మోపారు. "నిందితులంతా కుమ్మక్కై నకిలీ పత్రాలు సృష్టించి వాటినే అసలైన పత్రాలుగా పేర్కొంటూ తప్పుడు విరాళాల నివేదికలను(ఫారం 24ఏ) ఎన్నికల సంఘానికి సమర్పించారని, దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు 343 కోట్లరూపాయల నష్టం వాటిల్లిందని" ఎఫ్ఐఆర్‌లో పోలీసులు వెల్లడించారు. "ఈ కేసులో నిందితులు కుట్రపూరితంగా బోగస్ విరాళాలు చూపించి మోసానికి పాల్పడ్డారని ప్రాథమిక విచారణలో తేలింది. పన్నులు ఎగవేసే లక్ష్యంతో కమిషన్ ఏజెంట్ల ద్వారా నిధులు సేకరించి ఆర్టీజీఎస్ బ్యాంకింగ్ ఛానల్ ద్వారా ఐదు బ్యాంకు ఖాతాలకు నిధులను బదిలీ చేశారని ప్రాథమిక దర్యాప్తులో తేలింది""విరాళ దాతలకు నకిలీ డొనేషన్ స్లిప్స్, డబ్బులు డిపాజిట్ చేసినట్టు నకిలీ రసీదులు నిందితులు అందజేసేవారు. దీంతో ఆ దాతలకు ఆదాయపు పన్ను చట్టంలోని 80జీజీబీ, 80జీజీసీ కింద తప్పుడు మార్గంలో వంద శాతం పన్ను మినహాయింపును పొందే అవకాశం లభించేది" అని పోలీసులు తెలిపారు. బీఎన్‌జేడీ జాతీయ అధ్యక్షుడు గజేరాతో పరిశోధనలో భాగంగా మాట్లాడినప్పుడు తాము ఏ తప్పు చేయడం లేదని చెప్పారు.'పార్టీ ఖాతా నుంచి డబ్బులు తీసుకోవడానికి లేదు. డబ్బులు ఎక్కడి నుంచి వస్తున్నాయి, ఎటు వెళ్తున్నాయో ఆదాయపు పన్ను శాఖకు తెలుస్తుంది' అని పేర్కొన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీ 2023-2025 మధ్య 519 కోట్ల రూపాయల మోసానికి పాల్పడినట్టు పై ఆరోపణలు ఉన్నాయి. నకిలీ పత్రాలు సృష్టించి, అవే అసలైనవిగా భారత ఎన్నికల సంఘానికి నివేదికలను సమర్పించారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాకు 150 కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. ఆ పార్టీకి వచ్చిన మొత్తం నిధుల్లో ఇది 30 శాతానికి సమానం. దీంతో ఆ పార్టీపై, ఆపార్టీతో కలిసి పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసం, విశ్వాస ఘాతుకానికి పాల్పడిన ఆరోపణలపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. అహ్మదాబాద్‌లోని నరోదా ప్రాంతంలో మహావీర్ నగర్ కల్యాణ్ మిల్‌కు ఎదురుగా ఉన్న షాప్ నెంబర్ 2లో స్వతంత్ర అభివ్యక్తి పార్టీ కార్యాలయం ఉంది. స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి చెందిన పన్ను సలహాదారుడు మెహుల్ కుమార్ మహేష్ కుమార్ ఖాత్రీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు సురేంద్ర పర్షోత్తం తివారీ, చార్టర్డ్ అకౌంటెంట్ మయూర్ సింగ్ రాథోడ్‌తోపాటు ఇతర కార్యనిర్వాహకులపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విరాళాలు తిరిగి ఇచ్చినట్టు చెప్పుకుంటున్న మెహుల్‌కుమార్ మహేష్‌కుమార్ ఖాత్రి మొబైల్ ఫోన్, ల్యాప్‌ట్యాప్‌లో విరాళాలు ఇచ్చిన రాజకీయ నాయకుల పేర్లు లభించినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ జాబితాలో స్వతంత్ర అభివ్యక్తి పార్టీకి లభించిన నకిలీ విరాళాల వివరాలు ఉన్నాయి. ప్రాథమిక దర్యాప్తులో నిందితుల నుంచి తీసుకున్న వాంగ్మూలాల ద్వారా అతిపెద్ద, వ్యవస్థాగత రాజకీయ విరాళాల కుంభకోణం బయటపడింది" అని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. ఈ స్వతంత్ర అభివ్యక్తి పార్టీ దేశంలోని వివిధ పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్కు లేదా బ్యాంకింగ్ బదిలీ ద్వారా రాజకీయ విరాళాలను స్వీకరించింది. ఈ విరాళాల ఆధారంగా సెక్షన్ 80 జీజీబీ ప్రకారం చాలా మంది పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో పన్ను మినహాయింపు పొందారు. 8 నుంచి 9 శాతం కమిషన్‌గా తీసుకున్న తర్వాత మిగతా సొమ్మును క్యాష్ రూపంలో విరాళం ఇచ్చిన వారికి అందజేస్తారు." అని పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో ఎలాంటి రాజకీయ కార్యక్రమాలు లేవని, కేవలం కమిషన్ల కోసం, తప్పుడు లెక్కల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు స్వతంత్ర అభివ్యక్తి పార్టీ అధ్యక్షుడు సురేంద్ర తివారీ వాంగ్మూలం ఇచ్చినట్టు ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. సురేంద్ర తివారీ నేతృత్వంలోని పార్టీ 2023-24లో 219 కోట్ల రూపాయలను విరాళాల రూపంలో స్వీకరించారు. పార్టీకి వచ్చిన విరాళాల గురించి తనకు తెలియదని, సీఏ, మయూర్ సింగ్ తనను తప్పుదారి పట్టించారని సురేంద్ర తివారీ చెప్పారు. ఈ ఆరోపణలను మయూర్ సింగ్ ఖండించారు. తాను ఏ పార్టీనీ నడపడం లేదని, వివిధ పార్టీలకు ఎన్నికల సంఘం వద్ద ట్యాక్స్ ఫైలింగ్ మాత్రమే చేస్తున్నట్టు చెప్పారు. అందులో న్యూ ఇండియన్ యునైటెడ్ పార్టీ కూడా ఉందని పేర్కొన్నారు.'అంతా ఒకేరకమైన మనుషులే, మీకు అర్థమవుతోంది కదా, ఇక్కడ పార్టీలు ఇళ్లలోనే నడుస్తాయి'అని ఆయన అన్నారు. స్వతంత్ర అభివ్యక్తి పార్టీసహా సురేంద్ర తివారీ, మయూర్ సింగ్, మెహుల్ కుమార్‌పై ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. గరీబ్ కల్యాణ్ పార్టీ, అందులో పని చేస్తున్న 8 మందిపై సీఐడీ క్రైమ్ విభాగం కేసు పెట్టింది. ఈ పార్టీ అహ్మదాబాద్‌లోని నానా చిలోదా ప్రాంతం ఉన్న శ్రీనాథ్ షాపింగ్ సెంటర్ ఏ-203లో నడుస్తోంది. ఈ పార్టీ 2022- 2026 మధ్య 206 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నిధులు స్వీకరించి అక్రమాలకు పాల్పడినట్టు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. దీని వల్ల కూడా ప్రభుత్వ ఖజానాకు 62 కోట్ల రూపాయల కంటే ఎక్కువ నష్టం వాటిల్లింది. ఇది ఆ పార్టీ స్వీకరించిన మొత్తం నిధుల్లో 30 శాతం. దీంతో ఆ పార్టీ, ఆ పార్టీలో పని చేస్తున్న వారిపై ఆర్థిక మోసానికి పాల్పడారనే కేసు నమోదు అయ్యింది. గరీబ్ కల్యాణ్ పార్టీ అక్రమ విరాళాలు స్వీకరించించినట్టు సేకరించిన గణాంక సమాచారం ఆధారంగా ఆదాయపు పన్ను శాఖ ఆ పార్టీ కార్యాలయంలో తనిఖీలు చేసింది. దీని ఆధారంగా లభించిన ఆధారాల మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. "ప్రాథమిక దర్యాప్తు, నిందితులు వాంగ్మూలాల ఆధారంగా ఇది భారీ, వ్యవస్థీకృతమైన నకిలీ విరాళాల కుంభకోణమని చెప్పవచ్చు. ఈ కుంభకోణంలో భాగంగా దేశంలోనే అధిక పన్ను చెల్లింపులదారుల నుంచి చెక్స్, బ్యాంక్ ఛానల్స్ ద్వారా రాజకీయ విరాళాలు స్వీకరించారు. ఈ విరాళాల ఆధారంగా పన్ను చెల్లింపుదారులు సెక్షన్ 80జీజీబీ ప్రకారం అక్రమమార్గంలో పన్ను మినహాయింపులు పొందారు.

ఆ తర్వాత, ఆ నిధులు దశలవారీగా రెండు నకిలీ కంపెనీలకు (మెస్సర్స్ కృష్ణ ఎంటర్‌ప్రైజెస్, మెస్సర్స్ జలరామ్ ఎంటర్‌ప్రైజెస్) బదిలీ అయ్యాయి. చివరిగా ఆ నిధుల నుంచి 5 నుంచి 7 కమిషన్ మినహాయించుకున్నారు. మిగతా సొమ్మును దాతలకు క్యాష్ రూపంలో ఇచ్చేశారు" అని ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు. క్షేత్ర స్థాయిలో ఎలాంటి కార్యకలాపాలు లేకపోయినా కేవలం నకిలీ ఎంట్రీలు, కమిషన్ల కోసమే పార్టీ ఏర్పాటు చేసినట్టు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నీరజ్ క్షత్రియ, కోశాధికారి ధీరజ్ క్షత్రియ అంగీకరించారని ఎఫ్ఐఆర్‌లో తెలిపారు. "దేశవ్యాప్తంగా వివిధ పన్ను చెల్లింపుదారుల నుంచి చెక్స్ లేదా ఆర్టీజీఎస్ ద్వారా విరాళాలు వచ్చాయి. దీని కోసం వారికి నకిలీ రసీదులు ఇచ్చారు. వీటి ఆధారంగా పన్ను చెల్లింపుదారులు తప్పుడు మార్గంలో 100 శాతం మినహాయింపును క్లెయిమ్ చేసుకోగలిగారు. ఇది పన్ను

# దిల్‌సుఖ్‌నగర్ సంతోషిమాత దేవాలయం పూజారిపై దుండగుడి దాడి

దిల్‌సుఖ్‌నగర్ : దిల్‌సుఖ్‌నగర్ బస్ డిపో పక్కన ఉన్న సంతోషిమాత దేవాలయంలో గుర్తు తెలియని దుండగుడు గుడిలోకి ప్రవేశించి పూజారిపై దాడి చేశాడు. అమ్మవారి విగ్రహాన్ని కర్రలతో కొట్టాడు. పరిస్థితి గమనించిన భక్తులు నిందితుడిని పట్టుకొనిపోలీసులకు సమాచారమిచ్చారు. చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ సైదులుసంఘటన స్థలాని కి చేరుకొని నిందితుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# విద్యుత్ షాక్‌తో భార్యాభర్తల మృతి..!



గంభీరావుపేట, చర్చావేదిక : పంటను అడవి పందులు, కోతుల బారి నుంచి కాపాడుకునేందుకు పొలానికి వెళ్లిన భార్యాభర్తలు.. తిరిగి ఇంటికి చేరుకోకుండానే విగతజీవులుగా మారిన విషాద ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో చోటుచే సుకుంది. విద్యుత్ షాక్‌కు గురై గంభీరావుపేటకు చెందిన రైతు దంపతులు గంట దేవయ్య (55), గంట లక్ష్మి (46) మృతిచెందారు. గంభీరావుపేటకు చెందిన దేవయ్య, లక్ష్మి దంపతులు ఇంట్లో ఇద్దరే నివసిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉండగా.. వారికి ఇప్పటికే వివాహాలు జరిగాయి. దంపతులు పంటను కోతులు, అడవి పందుల నుంచి రక్షించుకునేందుకు గురువారం వ్యవసాయ పనుల నిమిత్తం పొలానికి వెళ్లారు. అయితే రాత్రి అయినా దంపతులు ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురయ్యారు. శుక్రవారంఉదయం పంట పొలాల వైపు వెళ్లిన రైతులు.. అక్కడ దేవయ్య, లక్ష్మి విగతజీవులుగా పడి ఉండటాన్ని గుర్తించారు. వెంటనే కుటుంబ సభ్యులకు, పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. ప్రాథమికంగా విద్యుత్ షాక్ కారణంగానే దంపతులు మృతిచెందినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి దారితీసిన పూర్తి కారణాలు, పొలంలో విద్యుత్ ప్రవాహం ఎలా ఏర్పడిందనే అంశాలపై పోలీసుల దర్యాప్తులో స్పష్టత రావాల్సి ఉంది. పంటను కాపాడుకునేందుకు పొలానికి వెళ్లిన దంపతులు.. ఇంటికి తిరిగి రాకుండానే మృత్యువాత పడటంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. ఒకే కుటుంబానికి చెందిన దంపతులు మృతిచెందడంతో గంభీరావుపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## భర్తను ఇంటికి రావాలని పిలిచి.. కుటుంబ సభ్యులతో కలిసి

# హత్య చేసిన భార్య



నల్గొండ : వివాహమైన తర్వాత భర్తతో కలిసి జీవిస్తున్న మహిళ.. మరో వ్యక్తితో వివాహేతర సంబంధం ఏర్పరచుకుని, అనంతరం అతడినే వివాహం చేసుకుంది. 12 ఏళ్ల పాటు కలిసి జీవించిన ఈ దంపతుల మధ్య కుటుంబ కలహాలు చివరికి భర్త హత్యకు దారితీశాయి. భార్య కుటుంబ సభ్యులతో కలిసి పక్కా ప్లాన్‌తో భర్తను హత్య చేసినట్లు ప్రత్యక్ష సాక్షుల ద్వారా తెలుస్తోంది. నల్లగొండ జిల్లా కేంద్రంలో గురువారం రాత్రి జరిగిన ఈ హత్య ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నల్లగొండ జిల్లా కేంద్రంలో నివాసం ఉండే బంటు వెంకటేశ్వర్లు (36) గతంలో డీఎంహెచ్‌ఓ కార్యాలయంలో అటెండర్‌గా పనిచేసేవాడు. అయితే కొంతకాలం క్రితం అతడు సస్పెండ్ అయ్యాడు. సుమారు 12 ఏళ్ల క్రితం మాన్యం చెల్క కు చెందిన రేష్మకు అప్పటికే వివాహమై ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో వెంకటేశ్వర్లుతో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ విషయం రేష్మ భర్తకు తెలియడంతో పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించారు. అనంతరం ఆమె తన మొదటి భర్తకు విడాకులు ఇచ్చి వెంకటేశ్వర్లును వివాహం చేసుకుంది. ఆ తర్వాత ఇద్దరూ నల్లగొండలోనే వేరుగా కాపురం పెట్టారు. అప్పటికే సస్పెండ్ అయిన వెంకటేశ్వర్లు పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే కొంతకాలంగా భార్యాభర్తల మధ్య కుటుంబ కలహాలు చోటుచేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వారం రోజుల క్రితం రేష్మ చైతన్యనగర్‌లోని తన తల్లిగారింటికి వెళ్లింది. గురువారం రాత్రి వెంకటేశ్వర్లు అత్తగారింటికి వెళ్లి భార్యను తనతో రావాల్సిందిగా కోరినట్లు సమాచారం. అయితే అప్పటికే పథకం ప్రకారం సిద్ధంగా ఉన్న రేష్మ కుటుంబ సభ్యులు వెంకటేశ్వర్లు పై దాడి చేసినట్లు తెలుస్తోంది. ముందుగా అతని కళ్లలో కారం చల్లి కిందపడేసి.. అనంతరం సిమెంట్ ఇటుకలతో తీవ్రంగా కొట్టినట్లు సమాచారం. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన వెంకటేశ్వర్లు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. వీరికి 12 ఏళ్ల కుమారుడు ఉన్నట్లు సమాచారం.పోలీసుల అదుపులో నిందితులు?: హత్య జరిగిన వెంటనే డీఎస్పీ శివరాంరెడ్డి, సీఐ రాజశేఖర్‌రెడ్డి క్లూస్ టీమ్‌తో కలిసి ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ఈ హత్యలో మృతుడి భార్యతో పాటు ఆమె సోదరి, మరో ముగ్గురు వ్యక్తులు పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. భార్యాభర్తల మధ్య ఉన్న వివాహేతర సంబంధం కారణంగానే హత్య జరిగిందా? లేక ఆర్థిక వ్యవహారాలు, కుటుంబ కలహాలే అసలు కారణమా? అనే కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. విచారణ పూర్తయిన తర్వాత హత్యకు గల అసలు కారణాలు

# మహాత్మా గాంధీజీకి ఘన నివాళి



వరంగల్ : జాతిపిత మహాత్మా గాంధీజీ జన్మదినం సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో మహాత్మా గాంధీజీ చిత్రపటానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగాకమిషనర్‌మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించి సమాజంలో శాంతి, సామరస్యం, సోదరభావాన్ని పెంపొందించాలని పిలుపునిచ్చారు. ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ నిబద్ధతతో పనిచేస్తూ, ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ విధులు నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత,అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, అడిషనల్ డీసీపీలు, ఏసీపీలు, ఏఆర్ ఒ సివిల్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొని మహాత్మా గాంధీజీకి ఘనంగా నివాళు లర్పించారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో ప్రయాణికుడి హల్‌చల్..

**టేకాఫ్‌కు ముందు ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు యత్నం!**




హైదరాబాద్: హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్‌పోర్టు నుంచి కడప వెళ్తున్న ఇండిగో విమానంలో ఓ ప్రయాణికుడు హల్‌చల్ సృష్టించాడు. విమానం టేకాఫ్ కోసం రన్‌వేపైకి వెళ్తున్న సమయంలో ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయత్నించాడు. ఇది గమనించిన క్యాబిన్ సిబ్బంది వెంటనే అతడిని అడ్డుకోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రయాణికుడి హల్‌చల్‌తో విమానంలో ఉన్న ఇతర ప్రయాణి కులు ఆందోళనకు గురయ్యారు. సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. అనంతరం సదరు ప్రయాణికుడిని విమానం నుంచి దించి పోలీసులకు అప్పగించారు. ఘటనపై ఆర్జీఐఏ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ప్రయాణికుడు ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ఎందుకు ప్రయత్నించాడనే విషయంపై విచారణ చేపట్టారు. అతడు మద్యం మత్తులో ఉన్నాడా? లేక ఇతర కారణాలతో అలా చేశాడా? అనే కోణాల్లోనూ వివరాలు సేకరిస్తున్నా రు. ఘటనకు అసలు కారణం దర్యాప్తులో తేలాల్సి ఉంది.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కొడిమ్యాల, అక్టోబర్ 2, చర్చావేదిక: జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్య ఉ ద్యమంలో మహాత్మా గాంధీ చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు,ఐక్య సంఘం ప్రధాన కార్యదర్శి కొండూరి సురేష్,సర్పంచ్ జీవన్ రెడ్డి, ఉప సర్పంచ్ గుర్రం నరసయ్య,కాంగ్రెస్ మండల అధ్యక్షులు నాగభూషణ్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండూరి రాజేష్, వైశ్య సంఘం ఉపాధ్యక్షులు కొంజర్ల రవీందర్,సంఘ సభ్యులు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## యథేచ్ఛగా మద్యం విక్రయాలు

### గాంధీ జయంతి రోజే..

# అక్రమ మద్యం జోరు



వెంకటాపూర్, రామప్ప: గాంధీ జయంతి రోజున సైతం మద్యం విక్రయాలు యథేచ్ఛగా సాగుతున్నాయనే ఆరోపణలు వెంకటాపూర్ మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. మద్యం విక్రయాలు పూర్తిగా నిషేధించే డ్రై డే రోజున కూడా బెల్ట్ షాపులు తెరిచి బహిరంగంగా మద్యం విక్రయిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. నిబంధనలను ఉల్లంఘిస్తూ సాగుతున్న ఈ అక్రమ మద్యం దందాపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. యునెస్కో గుర్తింపు పొందిన ప్రపంచ వారసత్వ సంపద రామప్ప ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలోని వెంకటాపూర్ బస్టాండ్ వద్దే బెల్ట్ షాపులు బహిరంగంగా నిర్వహిస్తున్నారని స్థానికులు చెబుతున్నా రు. దేశ, విదేశాల నుంచి వచ్చే పర్యాటకులు, భక్తులు, మహిళలు, చిన్నారులతో నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో మద్యం విక్రయాలు కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తమవుతోంది. మద్యం సేవించిన కొందరువ్యక్తులు బహిరంగ ప్రదేశాల్లో అసభ్యంగా ప్రవర్తిస్తూ, అల్లర్లకు పాల్పడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో పర్యాటకులు, ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెబుతున్నారు. అధికారుల కార్యాలయాలకు సమీపంలోనే..: వెంకటాపూర్‌లోని బెల్ట్ షాపులకు సమీపంలోనే మండల రెవెన్యూ కార్యాలయం, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్ ఉన్నప్పటికీ అక్రమ మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల కార్యాలయాలకు సమీపంలోనే ఈ వ్యవహారం జరుగుతున్నా చర్యలు లేకపోవడంపై వారు ప్రశ్నిస్తున్నారు. అక్రమ మద్యం విక్రయాలపై సంబంధిత శాఖలు దృష్టి సారించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. గ్రామంలో 20కిపైగా బెల్ట్‌షాపులా?: వెంకటాపూర్ గ్రామంలో 20కి పైగా అక్రమ బెల్ట్ షాపులునిర్వహిస్తున్నారనే ఆరోపణలువినిపిస్తున్నా యి. అనధికారికంగా మద్యం అందుబాటులో ఉండటంతో స్థానిక యువత మద్యానికి బానిసలుగా మారుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ముఖ్యంగా రాత్రి వేళల్లో మద్యం సేవించిన కొందరు వ్యక్తులు వీధుల్లో హల్‌చల్ చేస్తూ ప్రయాణికులు, వాహనదా రులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనిఆరోపిస్తున్నారు.దీంతో గ్రామంలో భయానక వాతావరణం నెలకొంటోందని స్థానికులు చెబుతున్నారు. మద్యం రహితగ్రామంగా మార్చాలనిడిమాండ్: అక్రమ మద్యం విక్ర యాల కారణంగా యువత భవిష్యత్తు దెబ్బతింటోందని గ్రామ పెద్దలు, మహిళా సంఘాలు, పొదుపు సంఘాలు, స్వయం సహాయక సంఘాల సభ్యులుఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో అక్రమ బెల్ట్ షాపుల ను అరికట్టి వెంకటాపూర్‌ను మద్యం రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.గాంధీ జయంతి రోజూ విక్రయాలపై ప్రశ్నలు: గాంధీ జయంతి వంటి డ్రై డే రోజున కూడా మద్యం విక్రయాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు రావడం అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. అక్రమ మద్యం విక్రయాలకు అడ్డుకట్ట వేయాల్సిన పోలీస్, ఎక్సైజ్, రెవెన్యూ శాఖల అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం దందా వెనుక కొందరు అధికారులకు మామూళ్లు అందుతున్నాయనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయని వారు చెబుతున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు స్పందించాల్సి ఉంది.

# జిల్లా జైలులో ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం



మహబూబ్ నగర్ : గాంధీ జయంతి సందర్భంగా జిల్లా జైలులో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమా నికి ప్రిన్సిపల్ ఒ డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలత ముఖ్యఅతిథిగా హాజరుకాగా, జిల్లా ఎస్పీ డి.జానకి, విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఖైదీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నిర్వహించిన కార్యక్రమంలో ఖైదీలతో అధికారులు మాట్లాడారు. జిల్లా ప్రిన్సిపల్, డిస్ట్రిక్ట్ జడ్జి ప్రేమలతమాట్లాడుతూ, ఖైదీలు చేసిన తప్పులను పునరావృతం చేయకుండా, జైలు జీవితాన్ని తమలో మార్పు తీసుకురావడానికి ఒక అవకాశంగా భావించాలని సూచించారు. క్రమశిక్షణతో జీవిస్తూ, జైలు నుంచి బయటకు వెళ్లిన అనంతరం సమాజంలో గౌరవప్రదమైన జీవితాన్ని కొనసాగించేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు. న్యాయపరమైన సహాయం అవసరమైన ఖైదీలకు అందుబాటులో ఉన్న న్యాయ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.జిల్లా ఎస్పీ డి.జానకి, మాట్లాడుతూ, మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఖైదీల సంక్షేమం, వారి పునరావాసం, సమాజంలో తిరిగి గౌరవప్రదమైన జీవితాన్ని ప్రారంభించేలా ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. జైలు శిక్ష అనేది జీవితానికి ముగింపు కాదని, తమలో మార్పు తెచ్చుకొని భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకునేందుకు ఒక అవకాశంగా భావించాలని ఖైదీలకు సూచించారు.ఖైదీలు కూడా తమలో సానుకూల మార్పు తీసుకువచ్చి, భవిష్యత్తులో చట్టాన్ని గౌరవిస్తూ మంచి పౌరులుగా జీవించాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు. జైలు సిబ్బంది ఖైదీల సంక్షేమం, భద్రతతో పాటు వారి మానసిక, సామాజిక పునరావాసానికి అవసరమైన సహకారం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ కాళిదాస్, ఇందిరా, శ్రీనివాస్,వెంకటేశ్వర్లు తదితర అధికారులు, సిబ్బంది మరియు ఖైదీలు పాల్గొన్నారు.

# మిషన్ భగీరథ లీకేజ్..

## పట్టించుకోని మున్సిపల్ అధికారులు

శంకర్ పల్లి: శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలో వేసవి రాకముందే మంచినీటి సమస్య తీవ్ర రూపం దాల్చింది. మిషన్ భగీరథ నీటి సరఫరా చేస్తున్నప్పటికీ మున్సిపల్ అధికారుల నిర్వాకం వల్ల పైప్ లైన్లు లీకై నీరంతా రోడ్డు పాలవుతున్న తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారుల వెంబడే పైప్ లైన్ లీకై నిరంత రోడ్డు పాలవుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు. శంకర్పల్లి నుంచి సంగారెడ్డి వెళ్లే రోడ్డు వెంబడి బాలాజీ సూపర్ మార్కెట్ పక్కన క్రిస్టల్ గార్డెన్ వెళ్లే దారిలో పైప్ లైన్ లీకై సుమారు 20 రోజులు గడుస్తున్నా ఎవరు పట్టించుకోవడం లేదు. ఓవైపు వర్షాలు కురవక నీటి ఎద్దడి ఏర్పడుతుందని ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని అధికారులు చెబుతూ ఇక్కడేమో ఉన్న నీటిని రోడ్డు పాలు చేస్తున్నారు. సుమారు ఇక్కడ 20 రోజుల నుంచి నీటి సరఫరా ఉన్నంతసేపు నీరంతా లీకై వృధాగా పోతోంది. ఇదే రహదారి వెంబడి నెల రోజుల క్రితం అయ్యప్ప పాల కేంద్రం ఎదురుగా సబ్ స్టేషన్ పక్కన పైప్ లైన్ లీకై నెలరోజుల పాటు నీరు దాకా పోయింది. ప్రధాన రహదారి వెంబడే ఇలాంటి పరిస్థితి ఉంటే ఇక గల్లీలలో పరిస్థితి మరి దారుణం గా తయారయింది. మంచినీటి నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైంది. మిషన్ భగీరథ నీటిని నిలువ చేసుకోవడానికి సరైన ట్యాంకులు లేకపోవడం ఉన్న నీరు కూడా రోడ్డుపాలవు తుంటే గుండె తరుక్కు పోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కుళాయిల ద్వారా రోజు విడిచి రోజు దేవుడెరుగు మూడు రోజులకు ఒకసారి కూడా నీరు సక్రమంగా రావడం లేదని ఇప్పటికైనా మునిసిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## బెల్లంపల్లి పట్టణంలో..

### ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు



బెల్లంపల్లి: బెల్లంపల్లి పట్టణంలో జాతి పిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో జరిగిన వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ దావస్వాతి పాల్గొన్నారు. గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మునిసిపల్ కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మునిసిపల్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్ పర్సన్ దావస్వాతి, మునిసిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిలుము ల శంకర్, దావరమేశ్, మునిసిపల్ కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

మల్దకల్: విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద జంపర్ సరిచేసే క్రమంలో విద్యుత్ షాక్‌కు గురై ఓ యువకుడు మృతి చెందిన విషాద ఘటన జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు.. మల్దకల్ మండల పరిధిలోని మద్దలబండ గ్రామానికి చెందిన కురువ బుడ్డన్న కుమారుడు కురువ చిన్న ఈరన్న (యువకుడు) శుక్రవారం ఉదయం తన పొలం వద్దకు వెళ్లాడు. సుమారు 8 గంటల సమయంలో పొలానికి సమీపంలో ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద జంపర్ సరిచేసే ప్రయత్నం చేస్తుండగా ఒక్కసారిగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. తీవ్ర విద్యుత్ షాక్‌కు గురైన చిన్న ఈరన్న అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. కుటుంబానికి ఆధారంగా ఉన్న యువకుడు ఆకస్మికంగా మృతి చెందడంతో భార్య, ఇద్దరు కుమార్తెలు సహా కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తు న్నారు. చిన్న ఈరన్న మృతితో మద్దలబండ గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసినట్లు, ప్రమాదానికి సంబంధించిన వివరాలపై దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు సమాచారం.